క్లుప్తంగా

ప్రతి కూలీకి పని కల్పించాలి



రాజంపేట : ప్రతి ఉపాధి కూలీకి పని కల్పించాలని, గ్రామాల్లో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని జిల్లా డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. రాజంపేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆమె శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. గ్రామంలోని నర్సరీని తనిఖీ చేశారు. ప్రజాపాలన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశం, ఏపీవో వినోద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం



ఎల్లారెడ్డి : జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని ఎన్ఆర్ఐ గుర్రపు మశ్చేందర్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డిలో జనచైతన్య సైకిల్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గంలో గత 12 రోజుల నుంచి సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నానన్నారు.

రుణాలను వినియోగించుకోవాలి



రాజంపేట : మహిళ సంఘ సభ్యులు ఆర్థిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ డీపీఎం రమేశ్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని పొందుర్తిలో పీఎంఈజీపీ కింద మంజూరైన రుణాలతో సంఘ సభ్యులైన వినోద, తేజశ్రీ టెంట్‌హౌజ్, మినీ వాటర్ ప్లాంట్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాలరాజ్ గౌడ్ ,గ్రామ సంఘం అధ్యక్షురాలు పంబల్ల సుకన్య, మండల సమాఖ్య ఏపీఎం సాయిలు, సీసీ శ్రీనివాస్, వీవోఏ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి



బాన్సువాడ రూరల్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ బాన్సువాడ మండల సూపర్‌వైజర్లు సుభాగ్య, నూర్జాహాన్ బేగం కోరారు. శనివారం మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన పోషణ్ అభియాన్ పక్షోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు.

పక్కాగా పన్నులు వసూలు చేయాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని జీపీ కార్యదర్శులకు ఇన్‌ఛార్జి ఎంపీడీవో సూర్యకాంత్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జీపీ కార్యాలయాన్ని ఇన్‌ఛార్జి ఎంపీడీవో సందర్శించి, పంచాయతీల్లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని, ఇంటిపన్ను వసూలు 100 శాతం పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీను, సిబ్బంది పండరి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రావొద్దు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని నాగిరెడ్డిపేట మండల పంచాయతీ అధికారి(ఎంపీవో) శ్రీనివాస్ సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని జలాల్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలురికార్డులను, ఆర్థిక లావాదేవీలను పరిశీలించారు. జీపీ కార్యదర్శి మల్లిఖార్జున్ ఉన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



బాన్సువాడలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో నాగేశ్వర్‌రావు

- అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అధికారుల సూచన
- పరీక్ష ప్రారంభమైన 5 నిమిషాల తర్వాత అనుమతి నిరాకరణ

లింగంపేట(ఎల్లారెడ్డి): ఈ నెల 18వ తేదీ సోమవారం నుంచి జరగబోయే 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధమైనట్లు ఎంఈవో రామస్వామి తెలిపారు. మండల కేంద్రంలో రెండు పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



గోపాల్‌పేట హైస్కూల్‌లో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని నాగిరెడ్డిపేట ఇన్‌చార్జి ఎంఈవో వెంకటేశం తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.
బాన్సువాడ : పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఎంఈవో నాగేశ్వర రావు పరిశీలించారు. 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.
రాజంపేట : మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలలో అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలను సమకూర్చామని ఎంఈవో రామస్వామి తెలిపారు.
తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలో పది పరీక్షలకు ఏర్పాటు పూర్తయ్యాయని ఎంఈవో రామస్వామి తెలిపారు. 3 కేంద్రాలు ఏర్పాటు చేశా మన్నారు.
నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని నాగిరెడ్డిపేట ఇన్‌చార్జి ఎంఈవో ఏ వెంకటేశం సూచించారు. శనివారం ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చారు.
పెద్దకొడప్‌గల్(జుక్కల్) : ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ రమణారావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లోఅవగాహన కల్పించారు.
నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రంలో కస్టోడియన్ అధికారి అమర్‌సింగ్ గదుల్లో నంబర్లను వేశారు.



రాజంపేటలో..



నాగిరెడ్డిపేటలో..



పెద్దకొడప్‌గల్‌లో..



నిజాంసాగర్‌లో..

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



జిల్లా కేంద్రంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు



బీర్కూర్‌లో..

బాన్సువాడ : బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం వీరశైవలింగాయత్‌లు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వీరశైవలింగాయత్‌ల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తోందనిసంఘం జిల్లా అధ్యక్షులు బస్వరాజ్ అన్నారు. వీరశైవలింగాయత్ లింగ బలిజ సంఘం మండల అధ్యక్షులు మహేష్‌కుమార్, సభ్యులు ఆనంద్‌పటేల్, రాజు, రాచప్ప ఉన్నారు.
భిక్కనూరు : మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను అందజేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో జంగంపల్లిలో మహిళలు శనివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మహిళా సంఘాల ప్రతినిధులు లావణ్య, లత, సునీత, మహేశ్వరీ మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ తదితరులున్నారు.
భిక్కనూరు : ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో భిక్కనూరులోని తిప్పాపూర్‌లో ముదిరాజు సంఘం సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సాయిలు, నర్సింలు,బూదయ్య,సిద్ధరాములు,లింగారెడ్డి ఉన్నారు.
మాచారెడ్డి : సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మాచారెడ్డిలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. మండల శాఖ అధ్యక్షుడు నౌసిలాల్, నాయకులు రాజిరెడ్డి తదితరులున్నారు.
కామారెడ్డి టౌన్ : పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ముందు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.



జంగంపల్లిలో..



తిప్పాపూర్‌లో..



మాచారెడ్డిలో..

సంక్షిప్తం

ఎండీఎం బిల్లులు చెల్లించాలి
ఎల్లారెడ్డి: ఎండీఎం నిర్వాహకుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఎండీఎం నిర్వాహకులు శనివారం తెలంగాణ తల్లి ప్రాంగణంలో ధర్నా చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ రెండు రోజులుగా ధర్నా చేస్తున్నారు. బిల్లులు చెల్లించేంత వరకు ధర్నా చేస్తామన్నారు. ఎండీఎం నిర్వాహకులు సోఫియా, దుర్గవ్వ తదితరులున్నారు.

తైబజార్‌కు వేలం
నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రంలోని బంజపల్లి జీపీలో శనివారం ప్రత్యేక అధికారి భిక్షపతి అధ్యక్షతన తైబజార్ వేలం పాట నిర్వహించారు. తైబజార్ వేలం పాటకు ముగ్గురు పోటీ పడ్డారు. పిట్లం మండల కేంద్రానికి చెందిన సీహెచ్ హన్మాండ్లు రూ. 2.24 లక్షలకు వేలం పాట పాడి తైబజార్‌ను దక్కించుకున్నారు. ఇన్‌చార్జి కార్యదర్శి బలరాముడు, కారోబార్ సాయిలు ఉన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన
కామారెడ్డి అర్బన్ : పోషన్ పక్వాడ్ మార్చ్–2024 సందర్భంగా శనివారం స్థానిక అంబేడ్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఆడ పిల్లల చదువు, పౌష్టికాహారం గురించి గర్భిణులకు, బాలింతలు, తల్లులకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, టీచర్ కే లలిత పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం
రాజంపేట : మండలంలోని ఆరెపల్లి గ్రామంలోగ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రూ. 10 లక్షల నిధులివ్వగా రోడ్డు పనులు ప్రారంభించామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాదవరెడ్డి తెలిపారు.

సెల్‌ఫోన్ అప్పగింత
ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితురాలు వడ్ల పద్మావతికి ఫోన్ ఆచూకీని కనుక్కుని అందించినట్లు ఎస్సై మహేష్ శనివారం తెలిపారు. జిల్లా కోటగిరి గ్రామానికి చెందిన మహిళ పద్మావతి ఈనెల 14న సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో సీఈఐఆర్ ద్వారా వెతికి బాధితురాలికి అందజేశామన్నారు.

గోపాల్‌పేట జీపీ కార్యదర్శిగా కిష్టయ్య
నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేట గ్రామపంచాతీ కార్యదర్శిగా టి.కిష్టయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి భూమేశ్వర్ ఇటీవల జుక్కల్ మండలానికి బదిలీపై వెళ్లారు.

వెంకటేశ్వరాలయంలో పూజలు
తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో ఉన్న వెంకటేశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో భజన చేసుకుంటూ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ఆలయ ఆవరణలో చావ తీశారు. హనుమాన్ స్వాములు సంజీవరెడ్డి, రాంరెడ్డి, కృష్ణమూర్తి, పరమేశ్వర్, భక్తులు సిద్దిరాములు తదితరులున్నారు.

చావిడి పనులకు భూమి పూజ
ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో చావిడి నిర్మాణ పనులకు గ్రామస్తులు శనివారం భూమిపూజ చేశారు. ఎంపీ బీబీ పాటిల్ ఎంపీ నిధులతో గ్రామానికి రూ. 3 లక్షల విడుదల చేయడంతో ఆ నిధులతో చావిడి నిర్మాణం పనులు ప్రారంభించినట్లు గ్రామస్తులు తెలిపారు.

పశువైద్య శిబిరం విజయవంతం
భిక్కనూరు : మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. పాడి పశువులకు గాలి కుంటు నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి దేవేందర్, సిబ్బంది అహల్య పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి కోసం విరాళం
మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నృసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం శనివారం ముంబాయికి చెందిన కంచర్ల సమైర, నైరాలు రూ. 5,116 విరాళంగా అందజేశారు.ఆలయ అర్చకుడు పరందామాచార్యులు పూర్ణకుంబంతో స్వాగతం పలికి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

ప్రత్యేకాధికారుల మార్పు
నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేటతోపాటు అక్కంపల్లి, వెంకంపల్లి గ్రామాలకు పంచాయతీలకు ప్రత్యేకాధికారిగా ఉన్న తహశీల్దార్ లక్ష్మణ్, అక్కంపల్లి, వెంకంపల్లి గ్రామాలకు ఎంపీడీవో పర్బన్నను, గోపాల్‌పేటకు ఎంపీవో శ్రీనివాస్‌ను ప్రత్యేకాధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ
సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డిలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. ఇటీవల మాజీ సర్పంచ్ పైడి కృష్ణారెడ్డి గుండెపోటుతో మృతి చెందాడు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శెల్లి త్రివేణి కుమారుడు అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ రెండు కుటుంబాలను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జీపీ వద్ద గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంబాసిడర్స్‌కు సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు నరసింహారావు, సదాశివుడు, తాడ్వాయి శ్రీనివాస్, అఖీల్ హుస్సేన్ తదితరులున్నారు.

నారాయణఖేడ్‌కు తరలిన బీజేపీ నాయకులు



భిక్కనూరు : జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి బీజేపీ సర్వసభ్యసమావేశాన్ని నారాయణఖేడ్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భిక్కనూరు మండలం నుంచి బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్, నేతలు బసవరెడ్డి, కడారి బలరాం, పైడు రాజశేఖర్‌రెడ్డి,జైపాల్‌రెడ్డి, జిల్లెల లింగారెడ్డి తదితరులు వెళ్లారు.
దోమకొండ నుంచి..



దోమకొండ : జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి శనివారం దోమకొండ మండలం నుంచి బీజేపీ నాయకులు నారాయణఖేడ్‌కు తరలివెళ్లారు. పట్టణంలోని హెచ్ఆర్ ప్యాలెస్‌లో పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశానికి పార్టీ మండల అధ్యక్షుడు మద్దురి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారు వాహనాల్లో వెళ్లారు.

భక్తిశ్రద్ధలతో గంగబోనం



దోమకొండ : మండల కేంద్రంలో మల్లికార్జునస్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఘనంగా గంగబోనం నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం మంద గంపలు, సోమవారం మల్లన్న స్వామి కల్యాణం, భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు నేతుల మల్లేషం యాదవ్, సుధాకర్ యాదవ్ తదితరులున్నారు.

మొగిపురుగును నివారించాలి



నిజాంసాగర్(జుక్కల్) : వరి పంటపొలాలపై మొగి పురుగు బెడద అధికంగా ఉందని నివారణకు గాను కార్టప్ హైడ్రో క్లోరైడ్ మందును పిచికారి చేయాలని వ్యవసాయశాఖ ఏఈవో మధుసూదన్ రైతులకు సూచించారు. శనివారం మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామ శివారులోని వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. మొగిపురుగు వల్ల తెల్లకంకి బారిన పడుతుందని ముందుజాగ్రత్తగా పురుగు మందును పిచికారి చేయాలన్నారు.

ఓటర్ల నమోదుకు మరో అవకాశం

బాన్సువాడ రూరల్ : 18ఏళ్ల నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ మరోసారి అవకాశమిచ్చిందని బాన్సువాడ తహసిల్దార్ వరప్రసాద్ తెలిపారు. ఈనెల 17 వరకు దరఖాస్తుకు అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకోవాలన్నారు.



గండిమాసానిపేటలో పదో తరగతి విద్యార్థులకు హాల్‌టికెట్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పరీక్షలంటే భయం వీడాలి

పరీక్షలంటే భయం వీడాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పలు పాఠశాలల్లో శనివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అలాగే కామారెడ్డిలోని సరంపల్లి ప్రాథమిక పాఠశాలలో నాల్గో తరగతి విద్యార్థులు ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. – ఎల్లారెడ్డిరూరల్/కామారెడ్డి రూరల్/సదాశివనగ



అడ్లూర్ ఎల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో..



అయిలాపూర్ ఉన్నత పాఠశాలలో..

సరంపల్లిలో..
కామారెడ్డిలోని సరంపల్లి ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు 4వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో హెచ్ఎం దేవేందర్, టీచర్లు పాల్గొన్నారు. – కామారెడ్డి రూరల్



నియామకం

కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం



బాన్సువాడ : బీర్కూర్ మండలంలోని మల్లాపూర్, బీర్కూర్ తండా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కమిటీలను శనివారం ఎన్నుకున్నారు. మల్లాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా సీతారం పల్లి సాయిలు, ఉపాధ్యక్షులుగా ఆనందపల్లి గంగాబోయి, గన్నారం సాయిలు, ప్రధాన కార్యదర్శిగా అమృతం అంజాగౌడ్, సహాయ కార్యదర్శిలుగా బాదబోయి, పందిరి శ్రీనివాస్, కోశాధికారిగా సీతారం పల్లి బాలబోయి, సోషల్ మీడియా ఇంచార్జిగా కొడిచెర్ల గణేష్ , బూత్ కన్వీనర్‌గా సాయిలు, యూత్ అధ్యక్షులుగా వట్లం సాయికృష్ణ, కార్యవర్గ సభ్యులుగా రాంసాని గంగారం, లాలయ్య, మహిళ అధ్యక్షురాలిగా కిష్టాపూరం మమతలను నియమించారు. అలాగే బీర్కూర్ తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా సభావత్ దిలీప్, ప్రధాన కార్యదర్శిగా విజయ్ ఎన్నికయ్యారు.

యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జీలు..
ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులను ఇన్‌చార్జీలను నియమించినట్లు కాంగ్రెస్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజర్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సంతోష్‌ను నియమించారు.

ఎల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా..
నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని గోలిలింగాల గ్రామానికి చెందిన కలాలి సురేందర్ గౌడ్ శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. ఇదివరకు నాగిరెడ్డిపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్న తనను నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కమిటీలో స్థానం కల్పించడపై సురేందర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.



సురేందర్‌గౌడ్

బీజేపీ బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్‌గా..



బాన్సువాడ : బీజేపీ బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్‌గా గుడుగుట్ల శ్రీనివాస్‌ను నియమిస్తున్న శనివారం జిల్లా అధ్యక్షురాలు అరుణతార నియమక పత్రం అందజేశారు.

ఎంఈవోను సస్పెండ్ చేయాల్సిందే..

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి ఎంఈవో ఎల్లయ్యను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బీవీఎం, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, బీడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు శనివారం ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు జీవీఎం విఠల్, సురేష్, అరుణ్, సురేష్ లు మాట్లాడుతూ.... గర్గుల్ ఉన్నత పాఠశాల విద్యార్థులను టీచర్లు ఇష్టానుసారంగా కొడితే వారిపై చర్యలు తీసుకోవాలని కోరగా విద్యార్థుల పైనే అవహేళన చేశారన్నారు. శాంతినికేతన్ పాఠశాలలో విద్యార్థులను మానసికంగా హింసించినటువంటి టీచర్లపై చర్యలు తీసుకోవాలని కోరినా నిర్లక్ష్యం చేశారన్నారు. కార్యక్రమంలో ప్రసన్న, మణికంఠ, సాయి, సందీప్, ముకేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి ఎంఈవో ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలేవి..?



భిక్కనూరు : పదోతరగతి పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలను మెరుగుపర్చాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు గంధం సంజయ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన భిక్కనూరులో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఏబీవీపీ నేతలు సమీర్, శివ, రామక్రిష్ణ, నర్సింలు, బాబు,గణేష్‌లు పాల్గొన్నారు.

కస్తూర్బాలో మధ్యాహ్న భోజనం పరిశీలన



బాన్సువాడ : బీర్కూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంను శనివారం జెడ్పీటీసీ స్వరూప సందర్శించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అరిగె ధర్మతేజ్, సుధాకర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.